# పరీక్ష


ఎం.ఎస్.స్వాతి

"మా ఆయన్ని ఓసారి టెస్టు చేయాలి, బావా!" అంది సుమతి డాక్టర్ భుషణ్‌తో.

"ఏం? కంప్లయింట్ ఏమిటి? డబ్బు సంపాదనలో పడి ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నాడా?" అడిగాడు భూషణ్ నవ్వుతూ.

సుమతి నవ్వలేదు. "అది కాదులే, ఓసారి రక్తం అదీ పరీక్ష చేయిస్తే మంచిదని."

"రక్తపరీక్షలంటే వంద ఉంటాయి. ఏది కావాలో, ఏది అక్కరలేదో నిర్ణయించాల్సింది డాక్టర్లు. డాక్టర్ల మరదళ్లు కాదు. ఓసారి వస్తే ప్రాబ్లెమ్ ఏమిటో నాకు తెలుస్తుంది. నాకు తెలుసున్న లాబ్ వాళ్లు ఉన్నారు. జాగ్రత్తగా చేయిస్తాను!" అన్నాడు భూషణ్ ఓపిగ్గా నవ్వు చెదరకుండానే.



దీపావళి కథల పోటీలో
కన్సొలేషన్ బహుమతి
పొందిన కథ

"నీకు మొత్తమంతా చెప్పకపోతే వదిలేట్టు లేవు!" అంటూ సుమతి బయటకు తొంగి చూసింది.

ఆమె అభిప్రాయం గ్రహించినట్లు, "పేషంట్లు ఎవరూ వెయిట్ చేయటంలేదులే. అయినా ఇది నా ప్రైవేటు క్లినిక్. నా ఇష్టం వచ్చినంతసేపు కూర్చోబెడతాను. పైగా, నువ్వు మావయ్య కూతురివి. నీ గోడు వినకపోతే ఇంకెవరి గోడు వింటాను? కావలసినంతసేపు మాట్లాడు!" అన్నాడు భూషణ్ హామీ ఇస్తూ.

సుమతి తల వంచుకునే మొదలుపెట్టింది. "మా ఆయనది టూరింగ్ జాబ్ అని తెలుసు కదా! ఆయన బయట తిరుగుళ్లు తిరుగుతున్నారేమోనని అనుమానం. ఏ ఎయిడ్స్‌లాంటిదో తగులుకుందంటే ఆయనే కాదు, కుటుంబం మొత్తం సర్వం నాశనమవుతుంది ఒకళ్లనుండి మరోళ్లకు అంటుకుని..."

భూషణ్ కంగారుపడ్డాడు. "ఆగాగు! ఎయిడ్స్ అని ఎందుకనుకుంటున్నావు? ఆ లక్షణాలు ఏమైనా కనబడ్డాయా?"

సుమతి విసుక్కుంది. "కనబడ్డాక ఇక చేసేదేముంది? ముందే జాగ్రత్త పడదామని రక్తపరీక్ష చేయించుకోమంటున్నాను."

సుమతి గోడు అర్థమయ్యీ, కానట్టుగా ఉంది భూషణ్‌కి. "అసలు నీకు అనుమానం ఎందుకొచ్చింది? ఏమైనా ఆధారం ఉందా? ఎవరైనా చెప్పారా?" ఆరా తీయబోయాడు.

"ఆధారాలు దొరికేట్టుగా చేస్తారా మీ మగవాళ్లు?" అని ఎదురు ప్రశ్నించింది సుమతి.

భూషణ్‌కి విషయమేమిటో బోధపడింది. చిన్నప్పటినుండీ చూసిన మామయ్య కూతురేగా. తన తత్వం అతనికి కాకపోతే ఇంకెవరికి అర్థమవుతుంది? "అంటే, ఒట్టి అనుమానమేనన్నమాట! చూడు, సుమతీ! ఇప్పటికైనా నీ పద్ధతి మానుకో. ఇటువంటివి పెట్టుకుని బతుకు దుర్భరం చేసుకోవద్దు. అతను పేరుకు తగ్గట్టు రాముడు మంచిబాలుడులాంటివాడు..."

"రామారావని పేరు పెట్టుకున్న ప్రతివాడూ రాముడు కాలేడు. ఆమాటకొస్తే నా పేరు సుమతి అయినంత మాత్రాన నాకన్నీ మంచి ఆలోచనలే రావాలని ఉందా? ఏ కథ చూడు, ఏ టీవీ సీరియల్ చూడు టూర్స్‌కి వెళ్లిన ప్రతి మగాడూ బ్రోతల్స్‌తో తిరుగుతాడు!"

"... అవే సీరియల్స్‌లో ప్రతీ డాక్టరూ నర్సులతో పడుకుంటాడని చూశావు. దానితో అయిన సంబంధాన్ని కాదన్నావు...!"

"చూడు బావా, నిన్ను పెళ్లి చేసుకోనన్నానని నువ్విలా మాట్లాడటం బాగాలేదు. నా భయాలు నావి. నా భర్త నాకే స్వంతంగా ఉండాలని నా ఆశ. తప్పేముంది? నువ్వు నన్ను చేసుకోవాలనుకున్నావు. నా పెళ్లయి ఏడాదైనా ఇప్పటిదాకా నాలాంటిపిల్ల దొరక్క బ్రహ్మచారిగా ఉండిపోయావు. నీ సెంటిమెంట్స్ గౌరవిస్తాను. కానీ ఒకటి అర్థం చేసుకో, భార్యాభర్తలమధ్య అనుబంధానికి నమ్మకం ముఖ్యం. ఆ నమ్మకం నీ విషయంలో కుదరదని అనిపించింది. అందుకే వద్దన్నాను."

"అన్నావు కదా! మంచి పని చేశావు. మరి ఇప్పుడు రామారావుతో గొడవేమిటి? నువ్వెప్పటికీ హేపీగా ఉండలేవా?"

"బాగుంది. ఈయన్ని ఆర్నెల్ల క్రితం ఆడిటింగ్‌లోకి మారుస్తారనీ, ఈయన టూర్లమీదకు వెళ్లాల్సివస్తుందనీ నేను కలగన్నానా?"

"ఇక టూర్లమీద వెళ్లిన ప్రతివాళ్లూ ఏవేవో చేసేసి, ఎయిడ్స్ తెచ్చుకుంటారని రూలుందా?"

"మహాప్రభో! నువ్వూ ఆయనలాగానే వాదిస్తావు. నేనేమీ ఆయనకు విడాకులు ఇచ్చేయటంలేదు. జస్ట్... నా మెంటల్ శాటిస్ఫాక్షన్ కోసం బ్లడ్ టెస్ట్ చేయించమంటున్నాను. తప్పేముంది? లేదని తేలితే అది ఇచ్చే సంతృప్తి నువ్వు గంటల తరబడి వాదించినా రాదు."

"అంటే, నువ్వు పెట్టే శీల పరీక్షకు ఆయన్ని ఒప్పించావా?"

"సర్లే, మొగుళ్లు ఆ మాత్రం వింటే ఆడాళ్ల బతుకులు ఇలా ఇందుకు అఘోరిస్తాయి? టూర్లకు వెళ్లి వచ్చినప్పుడల్లా నేనేదైనా వివరంగా అడిగితేనే ఆయన మండిపడతారు. మీకు ఎయిడ్స్ ఉందేమో టెస్టు చేయించుకోండి అంటే ఎగిరిపడతారు. ముందు ఆయన నాకు విడాకులిస్తానంటాడు."

"అయితే ఆయనకి తెలియకుండా మరోదానికని చెప్పి రక్తం తీసుకుని పరీక్ష చేయాలన్నమాట. ఈ వెధవపనికి నా సాయం ఒకటి!"

భూషణ్ కరుగుతున్నాడని గ్రహించిన సుమతి మనోహరంగా చిరునవ్వు నవ్వింది. "బావవి, చిన్ననాటి స్నేహితుడివి. కాబోయి తప్పిపోయిన భర్తవి. నిన్ను కాకపోతే వేరెవరిని సాయం అడుగుతాను?" అంటూ సాగదీసింది.

ఇక భూషణ్ కాదనగలడా?

000

భూషణ్ చెప్పిన మాట విని రామారావు తల తిరిగిపోయింది. ఏదో నీరసంగా ఉంటోంది రక్తపరీక్ష చేయించుకోండి అని భార్య పోరితే, వెళ్లి చూపించుకుంటే ఇలా తేలిందా? అసలు లాబ్‌వాడు

## ఫలించనికోరిక!

సాధారణంగా హీరోయిన్లు కెరీర్ బాగుంటే చివరిదాకా నటించనైనా నటిస్తారు, లేదా మధ్యలో నటన మానేసి ఎవరైనా కోటీశ్వరుణ్ని పెళ్లాడేస్తారు. ఆ తరువాత ఎలాంటిచింతా వుండదు. పాపం, నీలమ్ కూడా అలాగే ఆలోచించి, గొప్పవ్యాపారవేత్తల కుటుంబంలోని ఋషీసేఠియాను తనవైపు ఆకర్షించుకుని ప్రేమలో పడేసింది. అతను కూడా నీలమ్‌ను ఎంతగా ప్రేమించాడంటే ఆమెను తమ కుటుంబానికి కోడల్ని చేయాలని తహతహలాడాడు. కానీ వీళ్లిద్దరి ప్రేమకూ అడ్డుగోడగా నిలబడింది ఋషి తండ్రి! ఆయన సల్మాన్‌ఖాన్‌కు ప్రియురాలుగా వుండటమే కాక, కొంతకాలం క్రితం బాలీవుడ్‌ను ఓ ఊపు ఊపిన 'జింకలవేట'లో సల్మాన్‌కు తోడుగా వున్న నీలమ్‌ను కోడలుగా చేసుకోవడానికి ఎంతమాత్రం ఒప్పుకోలేదు. పైగా అలా జరిగితే తన ఆస్తిలో చిల్లిగవ్వకూడా ఇవ్వనని ఖరాఖండీగా చెప్పేశాట్ట కొడుక్కు! కోరికలు తీరేంతటి అదృష్టం నీలమ్‌కు పట్టలేదేమో!

ఎన్.



# 'హెల్తీ ఎంటర్‌టెయినర్'గా గోవింద!

అంటున్నాడు తనను గురించి బాలీవుడ్ నటుడు గోవింద. గోవిందకు దక్షిణాది నటుడు సూపర్‌హీరో రజనీకాంత్ అంటే చాలా ఇష్టం. రజనీలా స్టయిలిష్‌గా నటించడుకానీ అతని నటన ప్రభావం తన నటనమీద వుందంటాడు. "అమితాభ్‌బచ్చన్, రాజ్‌కుమార్, దిలీప్‌కుమార్ వంటి మహానటులతో నటించి నేను చాలా నేర్చుకున్నాను. అందువల్లే ఆడియన్స్‌కు ఏం కావాలో నేనివ్వగలుగుతున్నాను. అందుకే నా కెరీర్‌కూడా విజయవంతంగా నడుస్తుంది. దిలీప్‌కుమార్ ట్రాజెడీ కింగ్, అమితాభ్‌బచ్చన్ యాంగ్రీ యంగ్‌మాన్ అయితే, నేను నా అభిమాన ప్రేక్షకులకు 'హెల్తీ ఎంటర్‌టెయినర్'ను" అంటున్నాడు. చాలా వరకూ నిజమే మరి!

ఎస్.



సరిగ్గా చేశాడా అని?

చేశాడనే అన్నాడు భూషణ్. ఎందుకైనా మంచిదని ఇంకో లాబ్‌వాడిచేత కూడా క్రాస్‌చెక్ చెయించాడట. 'హెచ్ఐవి పాజిటివ్' అనే వచ్చిందట.

"మరి రిపోర్టులో నెగటివ్ అని రాశారే?" అడిగాడు రామారావు.

"నేనే రాయమన్నాను. ఎయిడ్స్ అని తెలిస్తే లోకం ఎలా చూస్తుందో మీకు తెలియదు. శారీరకమైన చావు ఎప్పుడో వస్తుంది కానీ, మానసికంగా ముందే చంపేస్తారు. మనిషికి నీతి నియమాలు లేవని నిర్ధారించిపారేస్తారు."

"నేనలాంటివాణ్ణి కానండీ! నిజం చెబుతున్నాను, భార్యను తప్ప పర స్త్రీ..."

"ఛఛ! మిమ్మల్ని నేనేమీ అనటంలేదండీ! మీకు మరోలా వచ్చి ఉండవచ్చు కదా. కానీ లోకం దృష్టిలో అదొక్కటే మార్గం అనుకుంటారు."

"బ్లడ్ డొనేషన్ చేయడం నాకు చిన్నప్పటినుండీ అలవాటు. ఈ డిస్పోజబుల్ సిరంజిలు అవీ వాడని రోజుల్లో వాటి ద్వారా ఏమైనా వచ్చిందంటారా?"

"తక్కినవి రూల్ అవుట్ చేస్తున్నాం కాబట్టి అదే కారణం కావచ్చు. గతం వదిలేయండి. ముందుముందు ఏ జాగ్రత్తలు తీసుకోవాలో అది చూడండి. మీకు తెలిసే వుంటాయి. కావాలంటే లిటరేచర్ పట్టుకెళ్లండి. ఇస్తాను. కండోమ్స్ అవీ .. యు నో... ఆల్ దట్ థింగ్స్!"

"పెళ్లయిందో లేదో, ఇదేమిటండీ... అవన్నీ యూజ్ చేస్తే పిల్లలెలా పుడతారు?" అన్నాడు రామారావు గద్గదస్వరంతో.

"ఏం చేస్తాం? అలా అని ఎయిడ్స్ పిల్లలను పుట్టించలేరు కదా! ఎవళ్లనైనా దత్తతకు తెచ్చుకోండి."

"నా ఖర్మ ఇలా కాలింది. ఒక రిక్వెస్టు డాక్టరుగారూ! మీ మరదలితో మాత్రం ఈ విషయం చెప్పకండి. అసలే తను అదోరకం, కాస్త పొసెసివ్."

"అఫ్‌కోర్స్. అందుకే కదా రిపోర్టులో తప్పు రాయించాను. లాబ్‌వాడు ఒప్పుకోకపోయినా బలవంతపెట్టి రాయించాను. మిమ్మల్ని సేవ్ చేద్దామనే. మీరు కూడా దీని గురించి మరీ వర్రీ కాకండి. టేకిట్ ఫిలసాఫికల్లీ. దేవుడిపై మనసు మళ్లించుకుంటే మనశ్శాంతి లభిస్తుంది. యు విల్ లివ్ లాంగర్!"

రామారావు నిట్టూర్చి వెళ్లిపోయాడు.

ఇంకో రెండు నెలలకు కాబోలు సుమతి భూషణ్ దగ్గరకు మరో ఫిర్యాదు తీసుకొచ్చింది. రామారావుకి ఫామిలీ లైఫ్ మీద బొత్తిగా ఆసక్తిపోయిందని, ఇంకోళ్లని ఏమైనా మరిగేడేమోనని అనుమానం వ్యక్తం చేసింది.

భూషణ్ విసుక్కున్నాడు "మళ్లీ మొదలెట్టావ్! అప్పుడూ అనుమానంతోనే ఎయిడ్స్ టెస్టన్నావు. అలాంటిదేమీ లేదని రిపోర్టు వచ్చినా ఇంకా నువ్వు ఊరుకోనటంలేదు."

"ఏడిసినట్టుంది, ఆ టెస్టులో రోగం రాలేదని వస్తుంది కానీ, మనిషి తిరుగుబోతో, కాదో తెలియదు."

"మరి అప్పుడూ తెలివితేటలేమైనాయి?"


"నా ఖర్మ ఇలా కాలితే తెలివితేటలెందుకు పనికివస్తాయి? భార్య చేయి వేస్తే ముడుచుకుపోయే మగాణ్ణి చూశావా? అదీ పెళ్లయి గట్టిగా ఏడాదవకుండానే... వేరేచోట దొరుకుతూంటే ఇంటి తిండి ఎందుకు రుచిస్తుంది?"

భూషణ్ చికాకు ప్రదర్శించాడు. "చూడు, సుమతీ! ఇలా అనుక్షణం నువ్వు బాధపడి, అతన్ని బాధపెట్టే బదులు విడాకులు తీసుకోవడం మంచిదేమో ఆలోచించు. అంతేగానీ, నా బుర్ర తినేయకు!"

సుమతి పది నిమిషాలపాటు ఏమీ మాట్లాడకుండా కూర్చుంది. తర్వాత దీర్ఘంగా నిట్టూర్చి, లేచి నిలబడింది. "నువ్వు చెప్పేనది ఓ రకంగా కరెక్టే బావా! ఆలోచించాలి. ఆలోచించి ఆయన్నే గట్టిగా అడిగేస్తాను. ఏదో ఒక విషయం తేల్చమని!" అని వెళ్లిపోయింది.

ఇది జరిగిన సరిగ్గా నెలా పదిహేనురోజులకు భూషణ్‌కు అమృతా హాస్పిటల్స్ నుండి కబురు వచ్చింది. డాక్టర్ సుందరం మాట్లాడారు.

"డాక్టర్ భూషణ్! ఇక్కడ సుమతి అని మీ కజిన్‌ట. షి వాంట్స్ యూ హియర్ ఇమీడియట్లీ! మీకూ, మా హాస్పటల్‌కీ సంబంధం లేదని చెప్పినా



వినకుండా, నాకు తనమీదే నమ్మకం అని షి ఈజ్ ఇన్‌సిస్టింగ్. మీరోసారి వస్తారా?"


"ష్యూర్, డాక్టర్! అసలేమైంది?"

"ఆవిడ హజ్బెండ్ రామారావు సూసైడ్ ఎటెంప్ట్. పురుగుల మందు తాగేశారు. వెరీ లిటిల్ ఛాన్స్... మేం ఎమ్మెల్సీ కేసులు ఏక్సెప్ట్ చేస్తాం కదాని మా దగ్గరకు తీసుకొచ్చారు. వియ్ స్టార్టెడ్ ఎటెండింగ్ ఆన్ హిమ్. ఆవిడేమే మీరు రావాలంటోంది!" డాక్టరు సుందరం గొంతులో విసుగుదల స్పష్టంగా తెలుస్తోంది.

కారు అమృతా హాస్పిటల్స్‌కి పరుగు తీస్తూండగానే భూషణ్‌కి జరిగినదేమిటో అర్థమైంది. ఎయిడ్స్ భయంతో రామారావు సుమతికి దూరంగా మసలడంతో ఆమెకు అనుమానం పెరిగింది. తనూహించినట్లుగానే వాళ్ల మధ్య పొరపొచ్చాలు పెరిగాయి. రామారావును వేపుకుతినసాగింది. అసలే గిల్టీ కాంప్లెక్స్‌తో బాధపడుతున్న రామారావుకి జీవితం దుర్భరమనిపించి ఉంటుంది. విడాకులు, కోర్టులు ఈ గొడవల్లో తన ఎయిడ్స్ గొడవ ఎక్కడ బయటకు వస్తుందో, లోకం ఏమనుకుంటుందోనని భయపడి ఉంటాడు. ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

డాక్టరు సుందరం కనబడగానే చేతులు పట్టుకున్నాడు భూషణ్. ఆయన చేతులు విడిపించుకుని సుమతివైపు చూపించి తన రూమ్‌కి వెళ్లిపోయాడు. సుమతి వెక్కివెక్కి ఏడుస్తోంది.

"బావా, ఇది ఆత్మహత్య కాదు. హత్యే! నేనే చంపేశాను. అనుమానంతో ఆయన ప్రాణాలు తీశాను. ఆయన కష్టం, సుఖం తెలుసుకోకుండా నాకు దూరంగా ఉంటున్నారని వేధించాను. పాపం, పల్లెత్తు మాటనలేదు. ఏం ఇబ్బంది ఉందో, ఏమో ఎప్పుడూ చెప్పలేదు. విడాకుల మాట ఎత్తినప్పుడల్లా ఆయన తెగ బాధపడేవారు. అయినా నేను ఊరుకోలేదు. సాధించి సాధించి ఏడిపించాను. నేనే ఆయన్ని చంపుకుంటున్నాను. ఈ పాపం నాదే బావా! ఆయన నన్నెంత అభిమానించారో తెలియక




మూర్ఖంగా..."

రామారావు రిపోర్టులు పరీక్షగా చూస్తున్న భూషణ్ ఆమెను ఓదార్చే ప్రయత్నం చేయలేదు. ఆమె తన భర్తనెంతగా ప్రేమించిందో తెలిసివస్తున్నకొద్దీ తన అంచనాలు ఎంత తప్పో అతనికి బాగా బోధపడింది. 'రామారావుని నేనే కష్టపడి కాపాడాలి. కానీ మామూలు పరిస్థితుల్లో డాక్టర్ సుందరం ఇక్కడ నా చికిత్సను అంగీకరించడు. ఆయనను ఒప్పించాలంటే నేను చేసిన తప్పు ఆయన దగ్గర ఒప్పుకోవాల్సిందే' అని దృఢనిశ్చయానికి వచ్చాడతను.

డాక్టర్ భూషణ్ చెప్పినది విని డాక్టర్ సుందరం నిర్ఘాంతపోయాడు. "యూ మీన్, డాక్టర్! రామారావుకి ఎయిడ్స్ లేకపోయినా మీరు ఉందని చెప్పారా? బట్ వై?"

"అదే చెప్పానుగా... సుమతిని నేను చేసుకుందామనుకున్నానని. ఇప్పటికీ తనంటే నా కిష్టమనీ...!"

"దీనికీ, దానికి సంబంధం ఏమిటి?"

"ఎయిడ్స్ భయంతో రామారావు సుమతికి దూరమవుతాడనీ, వాళ్లు విడాకులు తీసుకున్నాక నేను సుమతిని చేసుకోవచ్చునీ అనుకున్నాను, కానీ రామారావు ఇంత దారుణంగా... ఇలా... ఐ నెవర్ డ్రెమ్డ్ దిస్ డాక్టర్!"

డాక్టర్ సుందరం చాలాసేపు భూషణ్‌కేసి చూసి, మెల్లగా అడిగాడు "ఆర్ యూ నాట్ ఎషేమ్డ్ డాక్టర్?"

భూషణ్ తల వంచుకున్నాడు. "అఫ్‌కోర్స్, డాక్టర్! నేను డాక్టర్‌గానే కాదు, మనిషిగా బతకడానికి కూడా అన్‌ఫిట్ అని తెలుసు. బట్ ఫర్‌గివ్ మి!"

"పేషంటు మనమీద ఉంచిన నమ్మకంతో ఆడుకోవడం ఎంత ప్రమాదకరమైనదో గుర్తించారా డాక్టర్! ఇఫ్ సంథింగ్ హేపెన్స్ టు రామారావ్, వైద్యవృత్తికే కళంకం తెచ్చిపెట్టినట్టవుతుంది. కమాన్, మనిద్దరమే కాదు, నాకు తెలిసిన డాక్టర్లందరినీ పిలుద్దాం, అతన్ని బతికిద్దాం!"

వారం రోజుల తర్వాత సుమతి, రామారావు డాక్టర్లందరికీ ఒంగి ఒంగి నమస్కారాలు పెట్టిన తర్వాత చివరిగా భూషణ్ వద్దకు వచ్చి "నువ్వు దేవుడివి, బావా!" అంటూ ఉంటే తన సంగతి తనకు పూర్తిగా తెలిసిన భూషణ్ భోరున ఏడ్చేశాడు. ■

# షమిత భవిష్యత్తు!

బాలీవుడ్ నటి శిల్పాశెట్టి చెల్లెలు షమిత. ఆమెకూడా తన అక్కయ్యలాగే బాలీవుడ్‌లోకి ప్రవేశించింది. శిల్ప తొలిచిత్రం 'బాజీగర్' సూపర్‌హిట్టయింది. మరి షమిత తొలిచిత్రం 'మొహబ్బతే౯.' ఇందులో షమిత యశ్‌చోప్రా కుమారుడు ఆదిత్యచోప్రా సరసన నటిస్తోంది. మరి ఈ చిత్రం విడుదలైతే కానీ షమిత భవిష్యత్తు ఏమిటో తేలదు. తమాషా ఏమిటంటే, ఒక్క షమిత భవిష్యత్తే కాదు, చాలామందికొత్త నటీనటుల భవిష్యత్తు కూడా 'మొహబ్బతే౯' చిత్రంతో ముడిపడివుంది. ఇందులో మనం గుర్తించగలిగినవారు బిగ్‌బీ అమితాభ్‌బచ్చన్, షారూఖ్‌ఖాన్, ప్రీతీజాంగియానీ మాత్రమే. ఇక అందరూ కొత్తవారే! చూద్దాం, చోప్రాల చిత్రాలు సాధారణంగా హిట్లవుతూనేవుంటాయని ప్రతీతి.

ఫిన్.

